17 వ

సూర్య

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,19 జనవరి 2024




# నవరత్నాలు -పేదలందరికీ ఇళ్లు లబ్దిదారులకు రూ.1.93 కోట్ల మేర లబ్ది

**- జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు లబ్దిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ పథకం క్రింద జిల్లాలో 15,966 మంది లబ్దిదారులకు కోటీ 93 లక్షల 67 వేల మేరకు లబ్ది చేకూరిందని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా తెలిపారు. గురువారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు లబ్దిదారులకు వడ్డీ రీయంబర్స్‌మెంట్ పథకం క్రింద రాష్ట్రంలో అర్హులైన 4,07,323 మంది లబ్దిదారులకు తొలి దఫాగా 46.90 కోట్లు వడ్డీ రాయితీని బటన్ నొక్కి వారి ఖాతాలకు జమ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, శాసనమండలి సభ్యులు కర్రి పద్మజ, జిల్లాకు చెందిన లబ్దిదారులతో కలిసి కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. గృహనిర్మాణ లబ్దిదారులకు స్వయంసహాయ సంఘాల ద్వారా పావలా వడ్డీకే మంజూరు చేసిన 35వేల రూపాయల రుణాలపై తొలి విడతగా అందిస్తున్న వడ్డీ రాయితీని కార్యక్రమంలో ముఖ్యమంత్రి బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాలకు జమ చేశారు. అనంతరం జిల్లాలో ఈ పథకం క్రింద అర్హులైన 15,966 మంది లబ్దిదారులకు కోటీ 93 లక్షల 67 వేల వడ్డీ రాయితీ చెక్కును జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీలు పంపిణీ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ సంస్థ ఎస్ఈ వై.శ్రీనివాసరావు, మెప్మా పిడి బి.ప్రియంవద, హౌసింగ్ ఇంజనీర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# అరబిందో-లైఫియస్ ఫార్మా..

## సముద్రంలోకి వేసిన పైప్‌లైన్‌ను తొలగించాలి









ఉద్యమంలో సొమ్మసిల్లిపోయిన మత్స్యకారుడు





సూర్యుడు తూర్పున ఉదయించకుండానే ఏటకు ఎళ్ళి... మధ్యాహ్నం రెండు దాటాక పడవతో ఒడ్డుకు వస్తారు. పది పిత్త పరిగలు కూడా పడలేదు... ఎంత కష్టపడినా.. ఒకప్పుడు సాగు డాయిలు, చందువాలతో పడవ నిండిపోయి కళకళలాడేది. ఇక్కడ కంపినీలొచ్చాక చేపలే తగ్గిపోయాయి... ఎలా బతకాలండీ.. యు.కొత్తపల్లి, తొండంగి మండలాల పరిధిలోని సముద్ర తీర గ్రామాల్లో మత్స్యకారులు వేటకు వెళ్ళి జాలరులు తెచ్చిన కొన్ని చేపలను చూపిస్తూ అక్కడి పల్లెకార మహిళలు పడుతున్న వేదన గురించి చెప్పడం అంత సులువు కాదు... కేవలం వేటపైనే ఆధారపడి జీవించే ఆ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతు న్నాయి...తాము సముద్రాన్ని నమ్ముకొని బ్రతుకుతుంటే మత్స్య సంపదఎందుకుతగ్గిపోతోందో...అవిచనిపోయి ఎందుకు కొట్టుకొస్తున్నాయో... వీటికి ఎవరు సమాధానం చెబుతారో అర్థం కాక వారు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు.. కాకినాడ సెజ్‌లో అరబిందో ఫార్మా ఏర్పాటైంది. అక్కడి పరిశ్రమల్లోని వ్యర్థ జలాలు ఇక్కడి సముద్రంలో కలవడం కోసం పైప్‌లైన్లు అమర్చారు. దీంతో ఈ అమాయక మత్స్యకారుల్లో ఆందోళన మొదలైంది. సముద్రంలో వ్యర్థాలు విడిచిపెడితే ఇప్పుడు దొరికే ఆ నాలుగు చేపలు దొరకక తాము ఆకలితో చనిపోవాల్సిందే అని వారు రోడ్డు ఎక్కి పోరాటం మొదలుపెట్టారు. కోనపాపేట ప్రధాన రహదారిని దిగ్బంధం చేశారు. అరబిందో ఫార్మా సముద్రంలోకి వేసిన పైపులను తొలగించాలనే ప్రధాన డిమాండ్‌తో వీరు వందలాదిమంది రోడ్డు పైన టెంట్‌లు వేసి ధర్నాలు చేసి.. రహదారిపై ఎటువంటి వాహనాలు పోకుండా అడ్డుకున్నారు. వారి న్యాయమైన కోర్కెలు తీర్చాల్సిన బాధ్యత ప్రతీ ప్రజాప్రతినిధిపై ఉందని జనం చెబుతున్నారు. అరబిందో ఫార్మా వ్యవహారంపై సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలోని కథనం...

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..

- పెద్దయెత్తున మత్స్యకారులు పోరాటం
- ఔషధ వ్యర్థాలతో తీవ్ర పర్యావరణ సమస్యలు
- వేలాదిమంది మత్స్యకారులు ఉపాధి కోల్పోయే ప్రమాదం
- కోనపాపేట ప్రధాన రహదారిని దిగ్బంధం చేసిన వందలాది మత్స్యకారులు
- అరబిందో ఫార్మా వల్ల తీవ్ర జల, వాయు కాలుష్యం
- వ్యవసాయ భూములు నిరుపయోగమయ్యే ప్రమాదం
- అడ్డుకొని, ప్రజలను కాలుష్యం బారి నుంచి కాపాడాలి
- రోడ్డు మీదే ఉదయం నుంచి సాయంత్రం వరకూ ధర్నాలు

# 25న జాతీయ ఓటర్ల దినోత్సవం

**- ఈఆర్వో నాగనరసింహారావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్టు కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్వో, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసిహారావు చెప్పారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో ఈ అంశంపై, ఏఈఆర్వోలు, వివిధ వర్గాల ప్రతినిధులతో ఆయన గురువారం సాయంత్రం సమావేశమయ్యారు. ఓటు విలువను ప్రజలకు తెలియజెప్పడం, ఓటు హక్కును వినియోగించుకోవడం వంటి అంశాలపై ఓటర్లకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజెప్పేలా వివిధ అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ, షార్ట్‌ఫిల్మ్ పోటీలను కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 25వ తేదీన వివేకానంద పార్కు నుంచి పీఆర్ కళాశాల వరకు ఓటర్ వాక్ నిర్వహించ నున్నట్టు కమిషనర్ చెప్పారు. అనంతరం పీఆర్ కళాశాలలో జరిగే జాతీయ ఓటర్ దినోత్సవంలో వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేస్తామన్నారు. సీనియర్ ఓటర్లను సన్మానించడం, యువ ఓటర్లు, కొత్త ఓటర్లుకు ఓటరు గుర్తింపు కార్డులను పంపిణీ చేస్తామన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్లాతోపాటు పలువురు అధికారులు,విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఓటరు దినోత్సవం కార్యక్రమానికి సంబంధించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఆర్వోలు సీతాపతిరావు, వరహాలయ్య, హరిదాసు, నాగశాస్త్రులు, జాన్‌బాబు, మురళికృష్ణ, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, యూనివర్సిటీ ఆఫ్ డెమోక్రసీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ జి.అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్

**- పేదల పెన్నిది బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ - జ్యోతుల నవీన్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** విశ్వ విఖ్యాత నటసార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావువిగ్రహానికి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో కాకినాడ పార్లమెంట్ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ దేశంలో పేదలకు ఫెంక్షన్ అనేది ప్రవేశ పెట్టిన ఘనత ఎప్పటికీ అన్న ఎన్టీఆర్‌కే దక్కుతుందని, వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా, ఆర్థికంగా పురోగతి కల్పించిన ఘనత కూడా విశ్వ విఖ్యాత నందమూరి తారక రామారావుకే అని అన్నారు. ఆయన అడుగు జాడలో ఆయన స్ఫూర్తి తో పార్టీనిదేశంలోనేనెంబర్ పార్టీగా నడిపిస్తున్నారని అన్నారు. కార్య క్రమంలోటిడిపినాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పారదర్శకంగా 'కులగణన'

**- కమిషనర్ నాగ నరసింహారావు ఆదేశం**

**- కుల గణనపై శిక్షణా కార్యక్రమం**





**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న కులగణనను పారదర్శకంగా నిర్వహించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సి.హెచ్. నాగ నరసింహారావు ఆదేశించారు. స్థానిక స్మార్ట్ సిటీ కార్యాలయంలో కులగణనపై సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈనెల 19 నుంచి 28వ తేదీ వరకు ప్రతి ఇంటికి వెళ్లి వాలంటీర్ యాప్‌లో కులాన్ని నమోదు చేయాలన్నారు. సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు అందుబాటులో లేని ప్రజల సౌలభ్యం కోసం... ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఆయా సచివాలయాలలో నమోదు చేసుకునే అవకాశం కల్పించామన్నారు. కుల గణన ప్రక్రియకు వాలంటీర్‌తోపాటు సచివాలయ కార్యదర్శి కూడా తప్పనిసరిగా ఉండాలని కమిషనర్ స్పష్టం చేశారు. కులగణన నమోదు అనంతరం ఫిబ్రవరి 5 నుంచి 15వ తేదీ వరకు పరిశీలనాకారులు వెరిఫికేషన్ చేస్తారన్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి ప్రజల నుంచి సేకరించాల్సిన సమాచారం, విధివిధానాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు, అడ్మిన్ సెక్రటరీలు, ఎడ్యుకేషనల్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు హాజరయ్యారు.

# బిసిల అభ్యున్నతికి కట్టుబడిన పార్టీ తెలుగుదేశం పార్టీ

**- బిసిల అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడు ఎన్టీఆర్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ బిసిల పుట్టినిల్లని ఆనాడు ఎన్టీఆర్ అయితే ఈనాడు చంద్రబాబు అని తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంటు అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిసి లకు ప్రత్యేక చట్టం తెస్తానని చెప్పింది చంద్రబాబే అని, అమల్లోకి తెచ్చి మాట నిలబెట్టుకునేది చంద్రబాబేనన్నారు. గ్రామ, మండల స్థాయి నుంచి బిసిల ఇబ్బందులు తెలుసుకు నేందుకు ఒక ప్రత్యేక జయహో బీసీ అను వాహనాలను తయారు చేసి కాకినాడ పార్లమెంట్ పరిధిలో గల మండలాలలో గ్రామ గ్రామాన పంపించే కార్యక్రమానికి అధ్యక్షులు జ్యోతుల నవీన్ వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ ద్వారా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్



**రంపచోడవరం, మేజర్‌న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన యువతీ యువకులు ఆన్‌లైన్ ద్వారా ఎంప్లాంయిమెంట్ రిజిస్ట్రేషన్ తీసుకో వచ్చని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ అధికారి క్యాంప్ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ రంపచోడవరం, చింతూరు డివిజన్లు పరిధిలో చదువుకున్న యువతీ యువకులు ఇకనుండి ఆన్‌లైన్ ద్వారా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ పొందడానికి ఆధార్ కార్డ్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఫోటోలు, విద్యార్హత సర్టిఫికేట్లు అప్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా గతంలో ఎంప్లాయిమెంట్ తీసుకున్న వాటికి ఆన్‌లైన్ ద్వారా రెన్యువల్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అదేవి ధంగా రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం వద్ద ఎంప్లాయిమెంట్ కేంద్రానికి సర్టిఫికెట్లుతో వచ్చి ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్‌కి సంబంధించి వవజూశ్రీశీఎవత్. చూజూ. +శీజ. ×అ అనే వెబ్ సైట్లో అప్లోడ్ చేసుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన కరపత్రా లను ప్రాజెక్ట్ అధికారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.అబూ సలాం, జిల్లా ఎంప్లాయి మెంట్ అధికారిణి ఎ.సంగీత, కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపమే అన్న ఎన్టీఆర్ - కొండబాబు





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాజకీయరంగంలో విప్లవాత్మకమైన, చరిత్రాత్మకమైన నిర్ణయాలను అమలుపరిచిన సాహసోపేతుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని, తెలుగువారి ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపమే అన్న ఎన్టీఆర్ అని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా కాకినాడ సిటీ నియోజకవర్గం నందు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ జిజిహెచ్ నందు నందమూరి తారక రామారావు బసవతారకం బస్ షెల్టర్ వద్ద నందు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శాంతినగర్ నందు సీకోటి అప్పలకొండ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహాపురుషులౌతారు తరతరాలకి తరగని వెలుగవుతారని ఎలుగెత్తి చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి తన నటనా వైదుష్యంతో వెండితెర ధ్రువతారగా, తెలుగు ప్రజల ఇలవేల్పుగా, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా ప్రజాదారణ పొంది ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని, తెలుగు ప్రజల సేవ కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల కాలంలో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి రికార్డు సృష్టించి, సంక్షేమాన్ని అభివృద్ధిని కలిపి సాధించిన వ్యక్తి ఎన్టీఆర్, దేశంలో తొలిసారిగా వితంతువులకు, వృద్ధులకు, దివ్యాంగులకు, పెన్షన్ పథకం అమలు చేసి, పరిపాలనా సౌలభ్యం కోసం మండల వ్యవస్తను ప్రవేశపెట్టి, తెలుగు జాతిపై చెరగని ముద్ర వేసిన ఎన్టీఆర్ ది మరణం లేని జననం అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, సీకోటి అప్పలకొండ, గదుల సాయిబాబా, కొల్లాబత్తుల అప్పారావు, ఎం.డి. ఆన్సర్, నల్లూరి శ్రీనివాసు, ఎం.ఎ. సయిద్, ఎ.వి.డి. మెంటారావు, పలివెల రవి, పందిరి బాబి, పసుపులేటి వెంకటేశ్వరరావు, గాది శివ, చింతలపూడి రవి, గెద్దం పూర్ణ, బొచ్చా దాసు, గుత్తుల రమణ, మల్లాడి చిన్నా, వొలేటి పాండు, పినపోతు రాము, అంగడి దుర్గారావు, ఆలీషా తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి ఇళ్లు, అన్నవస్త్రాలు అందించే పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ దే

**- మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారయణమూర్తి**

**- మహిళలకు, వృద్ధులకు దుస్తుల పంపిణీ**



**కరప, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు 28వ వర్ధంతి సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలంలో కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, టీడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి,టీడీపి శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారయణ మూర్తి మాట్లాడుతూ..."మహానటుడిగా, ప్రజానాయకుడిగా ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన శకపురుషుడు ఎన్టీఆర్ అని, ప్రజాహిత పాలనకు, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా, జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశం చేసిన ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పించడం గర్వంగా ఉందన్నారు. పేదవారికి ఇళ్లు, అన్నవస్త్రాలు అందించే పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్‌దేనని, రాజకీయాల్లో మహిళల, బడుగు వర్గాల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు, అట్టడుగు వర్గాలకు సంక్షేమాన్ని అందించేందుకు, మహిళలకు ఆస్తి హక్కు, బీసీలకు రిజర్వేషన్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో సమసమాజ స్థాపనకు బాటలు వేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని, ఆయన బాటలో నారా చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. తెలుగు జాతి ఉన్నంత కాలం చరిత్రలో.. చిరకాలం మన మనసుల్లో ఎన్టీఆర్ బ్రతికే ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సింహాద్రి, మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాస్, టిడిపి నాయకులు కోటగిరి మహేంద్ర, గండి వెంకటేశ్వరరావు, జయేంద్ర బాబు, గొల్లపల్లి బుజ్జి, కాకర్ల బుజ్జిబాబు, గోవిందు, వానుం నారాయణ, రాంబాబు, పట్టాభి, యణమదల దొరబాబు, ఓలేటి సూర్యనారాయణ, మద్దూరి స్వామి, సుకుమార్, పేపకాయల సత్తిబాబు, మాత అబ్బాయి, వెలుగుల లచరవు, నురుకూర్తి వీరన్న, దేవు జమీందార్, పలివెల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి దేవరపల్లికి చెందిన గంధం మాధవి రూ.లక్ష విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈవో ముదునూరు సత్యనారాయణరాజు, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## సంక్రాంతి సెలవులో విద్యాసంస్థలు నడుపుతున్న శుభానికేతన్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సందర్భంగా స్కూల్‌కు ఈ నెల 11నుండి 21 వరకు సంక్రాంతి సెలవులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయినా సరే కాకినాడ రూరల్ మండలం సర్పవరంలో గల శుభానికేతన్ స్కూల్ పండుగ ముందురోజు 13వ తేదీ వరకు మరియు పండుగ తరువాత నేడు కూడా ప్రభుత్వం సెలవులు పెంచినా సరే ప్రభుత్వ నిబంధనల పాటించని శుభానికేతన్ స్కూల్ పై గతంలో కూడా విద్యాశాఖ అధికారులకు పిర్యాదు చేసినా స్పందించడం లేదని, తక్షణమే ఈ విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలని కాకినాడ రూరల్ మండలం విద్యాశాఖ అధికారి గణేష్ బాబుకి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండలం కార్యదర్శి సి.హెచ్. సాహిత్, ప్రభు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలి

**– కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి**

**– అంగన్వాడీలకు మద్దతు తెలిపిన "పిల్లి" దంపతులు**

**కరప,మేజర్‌న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజక వర్గంలోని కరప మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, టీడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి పాల్గొని అంగన్వాడీలకు మద్దతుగా నిలిచారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారయణమూర్తి మాట్లాడుతూ...గత38 రోజులుగా అంగన్వాడీలు నిరసన దీక్ష చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, అంగన్వాడీలకు గ్రాట్యూటీ ఇవ్వాలని, గత ఆరు నెలల నుండి పెండింగ్‌లో పెట్టిన సెంటర్ అద్దెలు,టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని, ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచి, రాజకీయ జోక్యాన్ని నివారించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు, ప్రమోషన్లు కల్పించాలని, ఫేస్ రికగ్నైజేషన్ యాప్ రద్దు చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ



అంగన్వాడీలుగతనాలుగుసంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్న ఏ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం అంగన్ వాడి కేంద్రాల తాళాలు పగులగొట్టే విధంగా ప్రవర్తించడం చాలా దారుణమని అలాగే వారిని ఉద్యోగాలు తొలగించే విధంగా ఎస్మా ప్రయోగించడం హేయమైన చర్య అని అన్నారు. చర్చల పేరుతో కాలయాపన తప్ప సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని, విధిలేని పరిస్థితుల్లో అంగన్వాడి కార్మికులు నిర్వహిక సమ్మెలోకి వెళ్లడం జరిగిందని తెలియజేశారు. గతంలో రూ.10,000 లు పెంచిన ఘనత చంద్రబాబుదని తెలిపారు. తెలంగాణలో అంగన్వాడీలకు రూ.13,650లు చెల్లిస్తుంటే, అదనంగా చెల్లిస్తానన్న జగన్ ఆంధ్రప్రదేశ్లో రూ.11,500 చెల్లిస్తూ, ఆయమ్మకు 7వేలు మాత్రమే చెల్లిస్తున్నారని విమర్శించారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తూ ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాల నుండి జగన్ ప్రభుత్వం దూరం పెట్టిందని, జీతాలు చెల్లించేటప్పుడు మాత్రం మీకు ప్రభుత్వానికి సంబంధం లేదంటూ వ్యవహరిస్తుందని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ మెట్టు దిగివచ్చి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో 2024లో టీడీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్వాడీల సమస్యలు టీడీపీ పార్టీ నెరవేర్చి దిశగా కృషి చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సింహాద్రి, మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాస్, టిడిపి నాయకులు కోటగిరి మహేంద్ర, గండి వెంకటేశ్వరరావు, జయేంద్ర బాబు, గొల్లపల్లి బుజ్జి, కాకర్ల బుజ్జి బాబు, గోవిందు, బొజ్జా భవాని సాంబశివరావు, వనుం నారాయణ, రాంబాబు, పట్టాభి, యణమదల దొరబాబు, ఓలేటి సూర్యనారాయణ, మద్దూరి స్వామి, సుకుమార్, పేపకాయల సత్తిబాబు, మాత అబ్బాయి, వెలుగుల లచ్చారావు, నురుకుర్తి వీరన్న, దేవ జమీందార్, పలివెల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## 'వెన్నా' తోటే పిఠాపురం టిడిపి వైభవం



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయము సృష్టించిన ఒకే ఒక్క నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1983 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ స్థాపించి రాష్ట్ర రాజకీయాలను ఒక ఊపు ఊపేసిన ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా పిఠాపురం టిడిపి పార్టీ సీటు వెన్నా నాగేశ్వరరావుకు కేటాయిం చడంతో టిడిపి అభ్యర్థి, దివంగత నేత వెన్నా నాగేశ్వరరావు 1983 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పున మోహన్‌రావుపై ఘనవిజయం సాధించారు.తెలుగుదేశం పార్టీ తరుపున ఎమ్మెల్యేగా వెన్నా నాగేశ్వరరావు నిరంతరం పార్టీ అభ్యున్నతికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజా శ్రేయస్సే తన శ్రేయస్సుగా భావించి పార్టీకి ప్రజలకు విశిష్ట రాజకీయ సేవలు అందించిన వెన్నా నాగేశ్వరరావు తోనే పిఠాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ వైభవం సంతరించుకుంది అని పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు

## తెలుగు నాట 'ఎన్టీఆర్' సేవలు మరువలేనివి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజలకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అందించిన సేవలు మరువలేనివని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూరమేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రంపచోడవరం సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూరమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలంటే తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ రాజసం, రాజకీయాలకు అతీతంగా వారి పౌరుషం తెలుగుజాతి కీర్తి కిరీటమని, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయని అన్నారు. గిరిజన ప్రాంతంలో పేదవారికి కూడు, గూడు, గుడ్డ అందించి, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచాలనే ఉద్దేశంతో గిరిజన ప్రాంతంలో జీడి మామిడి తోటలు ద్వారా ఆదాయం అందించారని అన్నారు. ముఖ్యంగా రెండు రూపాయల బియ్యం, పేదలకు పక్కా గృహాలు, యువతకు ఉపాధి మెరుగుపరిచేందుకు ప్రతీ గ్రామాల్లో జి.వి.వి.కె.పాఠశాలలు, తద్వారా గిరిజన గ్రామాలలో ఉపాధ్యాయ ఉద్యోగాలు అందించి పేదవారి జీవితాలు మెరుగుపరిచిన మహనీయులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జీడి మామిడి తోటలు, ప్రతీ కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు రంజాన్, సంక్రాంతి, క్రిస్మస్ కానుకలు, యువకుకు ఏజెన్సీ డీఎస్సీ, యువకులకు నైపుణ్యం అందించి తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్, అగ్రవర్ణాలకు కార్పొరేషన్ రుణాల ద్వారా మెరుగుపరిచారన్నారు. పేదలకు ఆదాయ మార్గాలు అందించి ఎన్టీఆర్ స్ఫూర్తి కి నిదర్శనంగా విజనరీతో ఆంధ్ర రాష్ట్రానికి ఆర్థిక వనరులు సృష్టించి సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో నడిపించగలిగే శక్తి తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ కు గిరిజన ప్రాంతంలో మరలా పసుపు జెండా ఎగరవేసి, ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదలకు భరోసా అందించాలని మాజీ ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కారం సురేష్ బాబు, జనసేన మండల అధ్యక్షులు పి.శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు పెంటపాటి అనంత మోహన్, గొర్లె సునీత, కారం సింహాచలం, వై.నిరంజనీ దేవి, దిండి జనార్ధన్, సిద్ధా వెంకన్న దొర, బొడ్డేటి వీరబాబు, దారా వెంకన్న, కోండ్రు చక్రపాణి, సత్య, పెంటమ్మ, గల్లా సత్తిబాబు, పండా బాబి, బాపన్న, కోసు నాగన్న దొర, అయినాల పెద్దకాపు, సురేష్, సారపు రాంబాబు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ కళ్యాణ పట్టాభిషేకోత్సవాలు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ శ్రీరామ భక్తసమాజము మరియు హిందూధర్మ పరిరక్షణ ఆధ్యాత్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అభిషేక కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరగాలన్న సత్సంకల్పంతో21మరియు 22 తేదీలలో స్థానిక ఆనందభారతి గ్రౌండ్స్ నందు విశేష కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రముఖ వేద పండితులు ఆకెళ్ళ మురళీకృష్ణశర్మ, కందాల సుబ్రహ్మణ్య అవధాని సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ విశేష కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మరియు ప్రముఖులు పాల్గొంటారని వారు తెలిపారు. 21న ఉదయం 6:00 నుండి నగర సంకీర్తన, 8 గం. నుండి శ్రీరామ తారకనామ మహామంత్రజపము, మధ్యాహ్నం రెండు గంటల నుండి శ్రీరామ తారకనామ మహామంత్ర హవనము, సాయంత్రం నాలుగు గంటల నుండి సకలవాహిని బృందంచే ప్రత్యేక కీర్తనలతో భజన కార్యక్రమము, సాయంత్రం ఐదు గంటలకు శ్రీ సీతారామ చంద్రమూర్తిస్వామివారి దివ్యకళ్యాణం, చతుర్వేద స్వస్తి మరియు ప్రసాద వితరణ అనంతరం అయోధ్య నుండి వచ్చిన మంత్రాక్షితలను భక్తులకు అందజేయడం జరుగుతుందని వారు వివరించారు. 22వ తేదీ ఉదయం 6 గంటల నుండి శ్రీరామ తారక నామ మహామంత్ర జపము, 9 గంటల నుండి శ్రీరామ తారకనామ మహామంత్ర హవనము, 11 గంటలకు మహా పూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుందన్నారు. 11:30 గంటలకు అయోధ్య వాసి అయిన శ్రీరామచంద్రమూర్తి స్వామివార్లకు పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని, అనంతరం చతుర్వేదస్వస్తి, వితరణం, కళ్యాణ అయోధ్య అక్షింతలు భక్తులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలు ఆకెళ్ళ మురళీకృష్ణ శర్మ 9866611154 లో సంప్రదించవచ్చని విజప్తి చేశారు. ఈ విశేష కార్యక్రమాలలో నగర ప్రజలందరూ పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాల్సిందిగా మురళీకృష్ణ శర్మ విజ్ఞప్తి చేశారు.

## తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్

**– ఎన్టీఆర్‌కి ఘనంగా సుంకర పావని నివాళులు**



**కాకినాడ సిటీ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, ఆంధ్రుల అభిమాన నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా మాజీ మేయర్ మరియు కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెంటర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సుంకర పావని మాట్లాడుతు తెలుగువాడి ఆత్మ గౌరవానికి ప్రతిక అని చేప్పి, మదరాసీలు గా పిలువబడే మన అందరికి తెలుగువాడిగా గుర్తింపు తెచ్చిన మహానాయకుడు అన్న తారక రామారావు అని, ఆ రోజు రా కదలిరా అని పిలుపునిచ్చి తెలుగోళ్ల సత్తా చాటి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని చేప్పి ఒక మంచి ఆశయంతో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీని చంద్రబాబు నాయుడు అదే నినాదంతో ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. ఈరోజు రాష్ట్రం పరిస్థితి చూచుకొన్నటైతే భావితరాల భవిష్యత్ శున్యమైపోయే పరిస్థితి కనిపిస్తుంది, అదేవిధంగా ఆంధ్ర రాష్ట్ర పరిస్థితి చూస్తే చరిత్రపుటల్లోనుండి కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రరాష్ట్రాన్ని రక్షించుకోవాలన్నా, అభివృధి పధంలో పరిగెత్తించాలన్నా, భావితరాల భవిష్యత్ బాగుండాలన్నా, తెలుగోడి సత్తా ప్రపంచవ్యాప్తంగా చాటాలన్నా, ఆంధ్రరాష్ట్రాన్ని ప్రపంచపటంలో నిలపాలన్నా చంద్రబాబుకే సాధ్యం అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం, జనసేన కలిసి ఏర్పడబోయే ప్రభుత్వంలో ప్రజలు సుఖసంతోషాలతో, ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతారని సుంకర పావని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బొబ్బిలి గోవిందు, దవులూరి భద్ద్రరావు, ముమ్మిడి త్రిమూర్తులు, యాళ్ల రాజు, తోట సతీష్, చల్లపార్వతి, సాన లక్ష్మి, రాఘవమ్మ, సుగుణ, శాంతి, భద్రావతి, అమ్ము, సింహాచలం, దుర్గ, అమల, సత్యవతి, పైడమ్మ, రాములు పాల్గొన్నారు.

# అరబిందో-లైఫియస్ ఫార్మా...

# సముద్రంలోకి వేసిన పైప్‌లైన్‌ను తొలగించాలి







**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

కాకినాడ తీరంలో భారీ పరిశ్రమలు రూపుదిద్దుకొన్నాయి. కాకినాడ సెజ్‌లో అరబిందో సంస్థ లైఫియస్ ఫార్మా రూ.2,000 కోట్లతో భారీ పరిశ్రమను నిర్మించింది. లైఫియస్ ఫార్మా ఇండస్ట్రీ పెన్సిలిన్-జి ఉత్పత్తి చేయడానికి రూ.2వేల కోట్లతో కాకినాడలో ఈ పరిశ్రమ ఏర్పాటు చేయబడింది. ఇక్కడి మొక్కజొన్న నుంచి పెన్సిలిన్-జి కి అవసరమైన ఔషద ముడిపదార్థం తయారు చేస్తారు. అయితే పెన్సిలిన్-జి, అమైనోసెఫలో స్పోరానిక్ యాసిడ్ (7-ఏసీఏ) తయారీకై లైఫియస్ ఫార్మా ద్వారా అరబిందో ఫార్మా దరఖాస్తు చేసింది. 15,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పెన్సిలిన్-జి ప్లాంటుతోపాటు, 2వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 7-ఏసీఏ యూనిట్ ఇక్కడ స్థాపించి ప్రారంభానికి సిద్ధమైంది. కాకినాడ సముద్ర తీర ప్రాంత మత్స్యకారులు ఈ భారీ పరిశ్రమల వల్ల జీవన ఉపాధిని కోల్పోనున్నారు.

పరిశ్రమల వ్యర్థాలను నేరుగా సముద్రంలో కలపడానికి పైపులైన్‌ను ఏర్పాటు చేశారు. ఈ చర్య వలన జలకాలుష్యం, వాయు కాలుష్యం సంభవించే ప్రమాదం పొంచి వుంది. కాబట్టి వందలాది మంది మత్స్యకారులు, మహిళలు దీనిని అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ రోడ్డుపైకి వచ్చారు. తమను ఆదుకోవాలని నినాదాలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ రోడ్డు రాకపోకలను అడ్డుకొన్నారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని హెచ్చరించారు.

**అరబిందో ఫార్మా ఏర్పాటు అక్రమం..**కాకినాడ సెజ్‌లో అరబిందో ఫార్మాస్యూటికల్ సంస్థ కార్యకలాపాలను అడ్డుకోవాలని మత్స్యకారులు, ప్రజలు కోరుతున్నారు. ఆ భారీ పరిశ్రమల నుంచి వచ్చే ఔషద వ్యర్థాలు నేరుగా సముద్ర జలాల్లోకి కలపడానికి ఏర్పాటు చేసిన పైప్‌లైన్‌లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విధానం వల్ల తమ జీవనాధారం కోల్పోనున్నామని హెచ్చరించారు. జాతీయ హరిత ట్రిబ్యునల్‌కి ఫిర్యాదు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. అరబిందో పరిశ్రమ వలన తీవ్ర జల, వాయు కాలుష్యం ఏర్పడి మా జీవనం దెబ్బతింటుందన్నారు.

**ప్రజాభిప్రాయమే మాయ...**అరబిందో రియాల్టీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధ్వర్యంలోని కాకినాడ ఎస్ఈజెడ్‌పై కాలుష్య నియంత్రణ బోర్డు గత సంవత్సరం జూన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ జరిపింది. దాని నిర్వహణ అంతా ఓ మాయలా జరిగిందని మత్స్యకారులు వాపోతున్నారు. కాకినాడ సెజ్‌లో ఏర్పాటు చేయనున్న వివిధ రసాయన ఫార్మా కంపెనీలకు సంబంధించి 'మల్టీ ప్రోడక్టు ఇండస్ట్రియల్ పార్క్' పేరుతో జరిపిన ఈ ప్రజాభిప్రాయ సేకరణ అంతా ఏకపక్షంగా జరిగిందని పేర్కొంటున్నారు. అరబిందో ఏర్పాటు అక్రమంగా జరిగిందని .. వెంటనే పైపులైన్లు సముద్రంలోనుంచి తొలగించాలని మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది నిరంతరం కొనసాగుతుందని హెచ్చరించారు.ఈ ధర్నాలో కొర్ని రమణ, సూరాడ శ్రీను, అర్జిల్లి రమణ, ఉమ్మిడి గోవిందు, పల్లేటి బాపన్నదొర, కారే మారయ్య, అర్జిల్లి సత్తిబాబు, తిత్తి ధనరాజు, కంచాల దాసు, గంపల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# 'టెక్నికల్ ఎడ్యుకేషన్ రీఫార్మ్స్' పై వర్క్‌షాప్






**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ఓపెన్ & డిస్టెన్స్ లెర్నింగ్ (ఓడిఎల్) డైరెక్టరేట్ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం సెనేట్ హాలు నందు "ఆంధ్రప్రదేశ్‌లో టెక్నికల్ ఎడ్యుకేషన్ రీఫార్మ్స్ మరియు ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూరియల్ డెవలప్‌మెంట్" అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా విచ్చేయగా, రీసోర్స్‌పర్సన్స్‌గా బెంగుళూర్‌లోని జేవియర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ రీసెర్చ్ డీన్ ప్రొ.ఎన్ఎంకె.భట్టా మరియు హైదరాబాద్‌లోని నార్సీ మోంజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ అడ్మిషన్స్ విభాగాధిపతి ప్రొ.బి.పాండురంగారావు, అతిథులుగా రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, డైరెక్టర్‌లు ప్రొ.పి.సుబ్బారావు, ప్రొ.కె.వెంకటరెడ్డిలు విచ్చేశారు.

ఓడిఎల్‌డైరెక్టర్ ప్రొ.కెవిఎస్ జి.మురళీ కృష్ణ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా అతిథులు జ్యోతిప్రజ్వలన గావించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ ద్వారా ఉన్నత విద్యా కార్యక్రమాలలో భాగంగా అవలంభిస్తున్న నైపుణ్యాభివృద్ధి, ఉపాధిని పెంపొందించడానికి చేపడుతున్న వినూత్న కార్యక్రమాల పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. వ్యవస్థాపకులుగా మరియు వినూత్న ఆవిష్కరణలు చేపట్టే సమయంలో ఎదురయ్యే సవాళ్లను నిబద్ధతతో ఎదుర్కొని విజయం సాధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యపై అధిక దృష్టి కేంద్రీకరించి వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రస్తుత విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై పట్టు సాధించి సరికొత్త ఆవిష్కరణలు చేపట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రొ.ఎన్ఎంకె.భట్టా మాట్లాడుతూ విద్యార్థి దశలో వారికి లభించే అవకాశాల గురించి చాలా మందికి తెలియదని, ఆ అవకాశాలను అందిపుచ్చుకోగలిగితే విజయం దానంతట అదే వస్తుందన్నారు. దేశం, రాష్ట్రం సృష్టిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని గొప్ప పారిశ్రామికవేత్తలుగా మరియు ఆవిష్కరణ కర్తలుగా ఎదగాలన్నారు.

ప్రొ.బి.పాండురంగారావు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు మరియు ఇంటర్న్‌షిప్స్, ప్లేస్‌మెంట్స్ కల్పించేందుకు ఒక సంరక్షకునిగా వ్యవహరిస్తుండటం అభినందనీయ మన్నారు. అనంతరం ప్రొ.ఎన్ఎంకె.భట్టా, ప్రొ.బి.పాండు రంగా రావులు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యలో తీసుకువస్తున్న సంస్కరణల గురించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు.

కార్యక్రమానికి ఓడిఎల్ కో-ఆర్డినేటర్ డా.కె.కృష్ణభాస్కర్ వందన సమర్పణ గావించారు. కార్యక్రమంలో ఇంక్యుబేషన్ సెంటర్ అకడమిక్ అడ్వయిజర్ ప్రొ.జెవిఆర్.మూర్తి, విభాగాధిపతులు, యూనివర్శిటీ మరియు అనుబంధ కళాశాలల నుండి అధ్యాపకులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి




**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** మండలంలోని గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఎంపీపీ కుండా అన్నపూర్ణ, ఎంపీడీవో నాతి బుజ్జి లు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక 2024-25 సంవత్సరానికి (జి.పి.డి.పి. మరియు బి.పి.డి.పి) తయారు చేయుటకు అందరు సర్పంచులతో ఉప సర్పంచులతో, యంపిటిసి సభ్యులతో, పంచాయితీ కార్యదర్శులతో, డిజిటల్ అసిస్టెంట్‌లతో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల అవసరాలను తీర్చడానికి గ్రామ పంచాయితీలకు ఉన్న స్వంత ఆదాయ వనరులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చే గ్రాంటులని కూడా వినియోగించుకోవాలని సూచించారు. అన్ని గ్రామ పంచాయితలలో ప్రజల కనీస అవసరాలైన త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రోడ్లు మరియు మురుగు నీటి కాల్వల నిర్వహణ వంటి సౌకర్యాలు కల్పించడంపై ప్రధానంగా దృష్టి సారించి తగిన ప్రణాళికాలు తయారుచేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సురేందర్ రెడ్డి, పిఓపిఆర్డి శ్రీనివాస్, సర్పంచులు, యంపిటిసి సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



## నిర్వాసితుల సమస్యలు పరిష్కారించరా?

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** 'పోలవరం' ప్రాజెక్టు వలన ముంపుకు గురైన గ్రామాల్లో పరిహారం అందక నిర్వాసితులు రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకులు జుత్తుక కుమార్ ఆరోపించారు. గిరిజన ప్రాంతంలో నిర్వాసితులు పరిహారం కోసం ఎన్ని అర్జీలు పెట్టుకున్నా సంబంధిత అధికారులు కుర్చీలో కూర్చొని సమాధానం చెబుతున్నారు తప్ప సమస్యలు మాత్రం పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిర్వాసితులకు ఇదే పరిస్థితులు ఎదురవుతున్నాయని కుమార్ ధ్వజమెత్తారు. నిర్వాసితులు పునరావాస పరిహారం తీసుకోడానికి అర్హత కలిగి ఉండి, అన్నీ ఆధారాలు ఉన్నప్పటికీ వాటిని పరిశీలించకుండా ఏదో ఒక కుంటి సాకు చెప్పి కాలం గడిపేస్తున్నారన్నారు. నిర్వాసితులు పరిహారం అందుతుందనే ఆశతో ఉపాధి లేకపోయినా, ఉండటానికి ఇల్లు లేకపోయినా అధికారులు ఎంక్వయిరీకి వచ్చి తమకు పరిహారం అందిస్తారు అనే ఆశతో ఆకలితో మగ్గిపోతున్నారని కుమార్ పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ గతంలో అధికారుల మాదిరి కాకుండా నిర్వాసితుల పట్ల క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హులైన వారికి పరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలని కుమార్ డిమాండ్ చేశారు.

## సీనియర్ పాత్రికేయునికి మాతృవియోగం..

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో సీనియర్ పాత్రికేయుడిగా పనిచేస్తున్న జగతా శ్రీరామచంద్రమూర్తి (రాంబాబు)కు మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి సూర్యకాంతం(85) బుధవారం రాత్రి స్వర్గస్తులయ్యారు. సూర్యకాంతంకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు సంతానం. ఆమె మృతదేహాన్ని పలువురు రాజకీయ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి,ఆముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు,ఎంపీపీ మార్గన గంగాధర్,వైసిపి మండల శాఖ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు,ఆవిడి సర్పంచ్ రెడ్డి చంటి,ఎంపిటిసి సభ్యుడు ధూళి సురిబాబు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం,మండల మీడియా సభ్యులు తదితరులు సూర్యకాంతం మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడమే 'వికసిత్ భారత్ సంకల్ప' లక్ష్యం

పిఠాపురం, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మారుమూల ప్రాంతంలోని ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందని కేంద్ర ఆయూస్ మరియు స్త్రీ, శిశు సంక్షేమశాఖా మంత్రి డాక్టర్ మహేంద్ర మంజు పార తెలిపారు.

గురువారం పిఠాపురం మండలం కందరాడ గ్రామంలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో కేంద్ర ఆయూస్ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మహేంద్ర మంజు పార, కాకినాడ ఎంపీ వంగాగీత, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు.

ఈ సంద్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలని ప్రధానమంత్రి సంకల్పంమని ఆయన అన్నారు. దీనికోసం అన్ని స్థాయిల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఆయుష్మాన్ భారత్ పథకం ప్రపంచంలోనే పెద్ద ఆరోగ్య కార్యక్రమ అని దీని ద్వారా ఐదు లక్షల రూపాయల వరకు ఆసుపత్రులలో ట్రీట్మెంట్ చేయించుకోవచ్చని ఆయన తెలిపారు. ఇప్పటివరకు 12 కోట్ల కుటుంబాలు, 55 కోట్ల మంది జనాభా ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని ఆయన అన్నారు. ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాల ద్వారా 80 నుంచి 90 శాతం సబ్సిడీపై మందులు అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన, గరీబ్ కళ్యాణ అన్న యోజన, దీన్ దయాల్ అంత్యోదయ పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి విశ్వకర్మ, పీఎం కిసాన్ క్రెడిట్ కార్డులు, పీఎం పోషణ అభియాన్, జల్ జీవన్ మిషన్, ప్రధానమంత్రి సురక్ష





బీమాయోజన, పీఎం జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాల గురించి వివరించారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి కార్యక్రమాలు మహిళలు, పిల్లల కోసం అమలు చేయడం జరుగుతుందని వీటిని అన్నిటిని వినియోగించుకొని ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ప్రతి పథకంలోని లక్ష్యాలు, పురోగతిని ప్రజలకు వివరించాలన్నారు. మారుమూల ప్రాంతాల్లోని పేదలంతా లబ్ది పొందాలన్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర స్టేట్ కోఆర్డినేటర్ వేటుకూరి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలందరికీ అందించాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. సుమారు 100 పథకాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఈ పథకాలు అన్నిటిని పేదలకు అందించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. రైతులకు, మహిళలకు, వృద్ధులకు కూడా అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ఈ పథకాలు అన్నింటినీ ప్రజలు వినియోగించుకొని అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు.

జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ మాట్లడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు రానివారిని గుర్తించి అందించడంతో పాటు కేంద్రభుత్వ పథకాలు వివరించడం జరుగుతుందన్నారు. ఎవరైనా కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందనివారు ఉంటే వారికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తించబడిన లబ్ధిదారులకు పరికరాలు, చెక్కులను ఈ సందర్భంగా కేంద్ర మంత్రి, జేసీ అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ఎ.రమణా రెడ్డి, జిల్లా పంచాతీ అధికారి కే.భారతి సౌజన్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కందరాడ సర్పంచ్ నాగ భారతి, ఎంపీడీవో చిన్నారావు, తహసీల్దార్ పీ.త్రినాథ్ రావు, జిల్లా బిజెపి అధ్యక్షులు చిలుకూరి రామ్‌కుమార్, నియోజకవర్గ కన్వీనర్ బుర్ర కృష్ణంరాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### 'ఎన్‌హెచ్‌ఆర్‌సి' దృష్టికి మానవ హక్కుల సమస్యలు



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** 'ఎన్‌హెచ్‌ఆర్‌సి' దృష్టికి మానవ హక్కుల ఉల్లంఘన సమస్యలు తీసుకువెళ్లినట్లు హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బాలు అక్కిస గురువారం తెలిపారు. న్యూఢిల్లీలో జాతీయ మానవ హక్కుల కమిషన్ ఇండియా 'ఎన్ హెచ్ ఆర్ సి' సభ్యులు సాయాని విజయభారతి ను కలవడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన సమస్యలు గురించి ఆమె దృష్టి కి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాలను సందర్శించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఇండియా 'ఎన్ హెచ్ ఆర్ సి' సభ్యులు సాయాని విజయభారతి ను ఆహ్వానించడం జరిగిందని, దీనిపై ఆమె సానుకూలంగా స్పందించి, త్వరలో పర్యటిస్తామని తెలియజేసారని హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బాలు అక్కిస పేర్కొన్నారు.

## ఎన్.టి.ఆర్. వర్ధంతి సందర్భంగా రాయపురెడ్డి పలు సేవా కార్యక్రమాలు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ జయంతి సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రామచంద్రాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు రాయపురెడ్డి రాజా తనయుడు సాయి వెంకట్ టిడిపి కార్యాలయంలో పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆనంతరం ముచ్చుమిల్లి రోడ్డులో ఉన్న డఫ్ & డమ్ స్కూల్ లో పిల్లలందరికి అన్న ఎన్టీఆర్ గురించి వివరించి వారికి పళ్లు, బిస్కెట్స్, దుపట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కడియాల రాఘవన్, మేడిశెట్టి శేషారావు, జాస్తి విజయలక్ష్మి, గజలక్ష్మి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో కేంద్రమంత్రి తన పరపతిని ఉపయోగించాలి

**– కేంద్ర మహిళా శిశు సంక్షేమం అభివృద్ధిశాఖ సహాయమంత్రికి బిజెపి వినతిపత్రం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అంగన్వాడీలు గత 38 రోజులుగా నిరవధికంగా, అవిశ్రాంతంగా వారి డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని భారతీయ జనతా పార్టీ వినతి పత్రం ద్వారా కేంద్ర మహిళా శిశు సంక్షేమం అభివృద్ధి శాఖ సహాయ మంత్రి ముంజుపారా మహేంద్ర బాయ్ దృష్టికి తీసుకువచ్చారు.కేంద్ర మహిళా శిశు సంక్షేమ అభివృద్ధిశాఖ మంత్రి బుధవారం "వికసిత్ భారత్ సంకల్పయాత్ర" లో భాగంగా జిల్లా పర్యటించి రాత్రి కాకినాడలో బస చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు చిలుకూరు రామ్ కుమార్, గట్టి సత్యనారాయణ, దువ్వూరి సుబ్రహ్మణ్యం, కొక్కెర గద్ద గంగాధర్, తుమ్మలపల్లి నాని లక్ష్మీవారం ఉదయం 8 గంటలకు మంత్రిని కలిసి అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ ధోరణిని వివరిస్తూ కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేశారు.

2019కి ముందు పాదయాత్ర సందర్భంగా అప్పుడు వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు హోదాలో ఆంధ్రప్రదేశ్‌లో అంగన్వాడీలకు తెలంగాణలో అక్కడ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇస్తున్న గౌరవ వేతనం కన్నా వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని వాగ్దానం చేసిన నేటి ముఖ్యమంత్రి వాగ్దానాన్ని నిలబెట్టుకోవడంలో వైఫల్యం చెందారని, 38 రోజులుగా నిరవధికంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు మీద కనికరం చూపాల్సింది పోయి రాష్ట్ర ప్రభుత్వం వారి మీద ఎస్మాను ప్రయోగించిందని వినతి పత్రం ద్వారా కేంద్ర మంత్రి దృష్టికి బిజెపి నాయకులు తీసుకువచ్చారు.అంగన్వాడీలు 11 డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం ముందు పెట్టడం జరిగిందని, అందులో వారి ప్రధాన డిమాండ్ గౌరవ వేతనం పెంపు అని, నేడు జీవన వ్యయం విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, జీతం పెంచాలనే అంగన్వాడీల డిమాండ్ న్యాయబద్ధమైనదని బిజెపి నాయకులు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోమని అంగన్వాడీలు కోరుతున్నారని, వారి కోరికను మన్నించకపోగా వారి సేవలను అత్యవసర సేవలు క్రింద చేరుస్తూ ఎస్మాను ప్రయోగించడం దుర్మార్గమైన చర్యని వారు మంత్రికి సమర్పించిన వినతి పత్రంలో అభిప్రాయపడ్డారు. కేంద్రమంత్రి రాష్ట్ర ప్రభుత్వం వద్ద వారి పలుకుబడిని ఉపయోగించి ఎస్మాను ఎత్తివేసేందుకు ప్రయత్నించాలని, అదే విధంగా వైయస్సార్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం అమలు చేసేందుకు కూడా మంత్రి వారి పలుకుబడిని ఉపయోగించాలని బిజెపి నాయకులు ఆ వినతి పత్రంలో కేంద్ర మంత్రిని కోరారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపుతానని మంత్రి బిజెపి నాయకులకు హామీని ఇచ్చారు.

### అంగన్వాడీలకు లోగడ జీతాలు మేమే పెంచాం.. మూడు నెలల్లో మేమే పెంచుతాం..

– మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు



పెరవలి, మేజర్ న్యూస్ : అంగన్వాడీల మీద ఎస్మా ప్రయోగిస్తూ జీవో నెంబర్ రెండును తెచ్చిన దుర్మార్గపు ప్రభుత్వం మీద ప్రజలే ఎస్మా ప్రయోగించే సమయం తొందరలో ఉంది అని నిడదవోలు మాజీ శాసనసభ్యులు నిడదవోలు తెదేపా ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. జనవరి 18వ తేదీ గురువారం పెరవలి మండల అంగన్వాడీ ఆయాలు కార్మికులు పెరవలి తాసిల్దార్ కార్యాలయం వద్ద గత 38 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరానికి పెరవలి మండల జనసేన తెదేపా కార్యకర్తలు నాయకులతో కలిసి విచ్చేసి సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిడదవోలు తెదేపా ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ తమ ప్రభుత్వం గతంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన డ్వాక్రా సంఘాలు గాని అంగన్వాడీలు కానీ సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజలతో మమేకమయ్యారని అంగన్వాడీలకు తమ చంద్రబాబు ప్రభుత్వం హయాంలో పదివేల 500 రూపాయల వరకు పెంచడం జరిగిందని ఈ జగన్ ప్రభుత్వం వచ్చాక నాలుగేళ్లలో అంగన్వాడీలకు పెంచిన జీతం కేవలం 1000 రూపాయలు మాత్రమేనని మాట తప్పను మడమ తిప్పను అన్న జగన్ ఈరోజు మాట తప్పాడు అని మడమ తిప్పాడు అని ఆయన ఎద్దేవా చేశారు. జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయమని అంగన్వాడీలు కోరుతున్నారని తాను ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేని జగన్ అసమర్థతను రాష్ట్రమంతా గమనిస్తుందని ఆయన అన్నారు. మన ప్రభుత్వాలు గతంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించినటువంటి అంగనవాడి కేంద్రాల యొక్క వర్కర్స్ ఆయాలు వాళ్ళ న్యాయమైన కోరికలు తీర్చాలంటున్నారు. అంగన్వాడీల న్యాయమైన కోరికలను తీర్చాలని తెదేపా జనసేన కార్యకర్తల సమక్షంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు రాబోయే తెదేపా జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో అంతా మంచే జరుగుతుందని వాళ్ళ న్యాయ పరమైన డిమాండ్లను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## ప్రభుత్వానికి కళ్ళున్నాయా..?

**– 38రోజులుగా అంగన్వాడీల దీక్షలకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు**



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** ఈ ప్రభుత్వానికి కళ్ళున్నాయా..! కనీసం విజ్ఞత కూడా లోపించిందా?38 రోజులుగా అంగన్వాడీల నిరసన కార్యక్రమాలు చేస్తుంటే! తెలుగు వారి సాంప్రదాయం సంక్రాంతి పండుగ కూడా లేకుండా పోయిందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. మనశ్శాంతి లేకుండా పండగ పూట కూడా నిరసన కార్యక్రమాలు చేస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కనికరం లేకుండాపోయిందని వారు ఆవేదన చెందారు.ఈ నిరసన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి బురకా కన్నారావు,మాజీ జడ్పీ.టి.సి. ముత్యాల రామారావు, కోఆప్షన్ సభ్యులు రహీం,రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొర్ర నరేశ్,మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు గొంది చంద్రయ్య, సీనియర్ నాయకులు మల్లికార్జున్ రావు,బురకా సారయ్య, పాయం రామారావు, సవలం రాజేంద్రప్రసాద్, ఎం.పి.టి.సి.వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, బీరక సూర్య ప్రకాష్ రావు, రైతు సంఘం నాయకులు కోట్ల శ్రీనివాసరావు, మాజీ సోసైటీచైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, నాళ్లరపు దుర్గారావు, మడకం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గిరిజన సంక్షేమశాఖ ఔట్ సోర్సింగ్ కార్మికుల మహా సభ గురువారం డిమాండ్ చేసింది. రంపచోడవరం గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పరిధిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ కార్మికుల మహాసభలో డిమాండ్ చేశారు. కొత్తగా 289 మంది హాస్టల్ ఔట్ సోర్సింగ్ కార్మికులు సీఐటీయూ లోకి రావడం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన మహాసభను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో ఔట్ సోర్సింగ్ కార్మికులు శ్రమనంతటిని వెచ్చించి విద్యార్థులకు భోజనం వండి పెడుతున్నారని, గత 30 ఏళ్లుగా ప్రభుత్వాలు మారుతున్నా కార్మికుల జీవితల్లో మార్పు రాలేదని, ఔట్ సోర్సింగ్ కార్మికులు శ్రమను ఐటీడీఏ అధికారులు దోచుకుంటున్నారని విమర్శించారు. 60 ఏళ్ల పాటు సేవలు అందించినప్పటికీ చాలీచాలని జీతాలతో పాటు రిటైర్మెంట్ అయ్యేటప్పుడు కనీసం ఎటువంటి బెనిఫిట్స్ లేవన్నారు. సీనియారిటీ ప్రకారం రెగ్యులర్ చెయ్యాల్సిన ప్రభుత్వం ఆప్కాస్ లో కలిపి మీకు రెగ్యులర్ అయ్యే గైడ్లెన్సు లేవని అనడం చాలా దుర్మార్గమన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే వర్కర్లకు ఇచ్చే వేతనాలు పెరగడం లేదన్నారు. ఉదయం 4గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దాదాపు 15 గంటల పాటు రోజుకి హాస్టల్ వర్కర్లు సమయాన్ని వెచ్చిస్తాన్నారన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం వీళ్ళని గుర్తించక పోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి గిరిజన సంక్షేమ శాఖ కార్మికుల గురించి ఆలోచించి కనీస వేతనాలు రూ. 26,000లకు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వర్కర్ల పోస్టులు భర్తీ చేయాలన్నారు. విధుల్లో చనిపోయిన కార్మికుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, మెడికల్ సెలవులు, ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో 25 మందితో కమిటీని 11మందితో ఆఫీస్ బేరర్స్ ని ఎన్నుకోవడం జరిగింది. కమిటీకి గౌరవ అధ్యక్షులుగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ కమిటీకి కార్యదర్శిగా కారం శ్రీనుబాబు, అధ్యక్షుడిగా సోడి దుర్గారావు, ట్రెజరర్ గా గిరిబాబును మహాసభ ఎన్నుకుంది. ఈ మహాసభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.శాంతిరాజు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈ.మల్లిరెడ్డి, వర్కర్స్ వీరయ్య, చంద్రమ్మ, పుల్లమ్మ, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, చిన్నిబాబు, కుమారి, బాలమ్మ, రమాదేవి, తిరుపతమ్మ, వెంకన్న, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ 28వ వర్ధంతి

**– ఘన నివాళులు అర్పించిన టీడీపీ శ్రేణులు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం ,నెల్లిపాక గ్రామంలో మండల అధ్యక్షుడు పుట్టి రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల సమక్షంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రజలకు,వృద్ధులకు,మహిళలకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ..పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం మహిళల అభివృద్ధి కోసం నాడు నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించి దేశ రాజకీయాల్లో చక్రం తిప్పారని అన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసి.తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్? రాజకీయంగా, సామాజికంగా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన నందమూరి తారక రామారావు ఎప్పుడూ ప్రజల గుండెల్లో ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరస భద్రమ్మ ,మండల అధ్యక్షులు పుట్టి రమేష్,గ్రామ కమిటీ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వరరావు,మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి (శ్రీను),ఎస్టీ సెల్ కనితి మధు ,క్లస్టర్ ఇంచార్జ్ మాచినేని రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి బొల్లా రమేష్ ,తెలుగు యువత అధ్యక్షులు నలజాల మధు, షేక్ మౌలా ,సున్నం వెంకటరమణ ,మండలపు రామారావు ,గొండేల నరేష్ , నరేష్ రెడ్డి, రామకృష్ణ, బైరా వెంకటేష్ , మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు వెంకన్న, గుర్రం సాయి, మేడికోటి విజయ్, కొమ్మల వెంకటాచారిచేకూరి వెంకట రమేష్ , గార్లపాటి శ్రీను , పెరాం వెంకన్న ,ముప్పాళ్ళ చిన్న వెంక టేష్ ,నలజాల వెంకటేశ్వర రావు,మల్లాడి రాము, ఎర్ర మహేష్ , సండ్రా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి



శంఖవరం, మేజర్ న్యూస్ : అన్నవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సరమర్ల మధుబాబు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ అని పునరుద్ఘటించారు, రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలనకు స్వస్తి పలికి, తెలుగుదేశం పార్టీ ని అధికారంలోకి తీసుకోని రావడానికి ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకునివేళ్ళే విజనరీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కె సాధ్యం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాయి శ్రీనివాస్, కోళ్ల సురేష్, చీటికీరెడ్డి శ్రీను, గంగారాం బొడ్డు సతీష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## 44వ డివిజన్‌లో 'సమాజానికి మీరే గౌరవం.. కావాలి మాకు మీ అనుభవం'





కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో కాకినాడ సిటిలోని సీనియర్ సిటిజన్స్ ని గౌరవించుకుని వారి అనుభవ పాఠాలతో సూచనలు కోరుతూ గురువారం సమాజానికి మీరే గౌరవం కావాలి మాకు మీ అనుభవం కార్యక్రమం రావిపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 44వ డివిజన్ ప్రాంతంలో జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ శ్రేణులు సీనియర్ సిటిజన్స్‌ని వారి ఇంటికి వెళ్ళి కలుసుకుని వారియొక్క క్షేమ సమాచారం తెలుసుకున్నారు. ఇదివరకు పిల్లలను పెద్దవారి నీడలో ఉంచి కౌమారదశ వరకు వారి సంరక్షణలో పెరిగేలా జాగ్రత్తలు తీసుకునేవారనీ అందుకు కారణం ఏది మంచి ఏది చెడు అన్నది పెద్దవారి అనుభవసారంతో పిల్లలు నేర్చుకుంటూ వారి మనోవికాశం జరిగి ఉత్తమ పౌరులుగా తయారవ్వాలన్న సత్సంకల్పమన్నారు.

దీని అర్ధం చరిత్రని గమనిస్తే సీనియర్ సిటిజన్స్ యొక్క అనుభవం మరియు ముందుచూపుగా చెప్పుకోవాలన్నారు. అలాంటి సీనియర్ సిటిజన్స్ మార్గదర్శకత్వం సమాజానికి ఎంతో అవసరం అని తెలియచేస్తూ రాబోయే జనసేన తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వంలో పేదలకు కల్పించవలసిన సదుపాయాలు, వసతులని వారి అనుభవంతో సూచిస్తూ తమ నాయకుడు పవన్ కళ్యాణ్ కి లేఖను రాయవలసినదిగా కోరుతు పోస్టల్ కవర్లను అందచేసారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబి-డిప్యూటీ సూరింటెండెంట్‌గా డి.శ్రీహరి రాజు బాధ్యతలు స్వీకరణ



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:**అవినీతి నిరోధక శాఖ, రాజమహే ంద్రవరం రేంజ్ పరిధిలోని తూర్పు గోదావరి, కాకినాడ బి. ఆర్. అంబెడ్కర్ కోనసీమ జిల్లాల) డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా డి. శ్రీహరి రాజు భాద్యతలు స్వీకరించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్, అవినీతి నిరోధక శాఖ కె. వి. రాజేంద్రనాథ్ రెడ్డి వారిచే డి. శ్రీహరి రాజు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అవినీతి నిరోధక శాఖ, రాజమహేంద్రవరం రేంజ్ లో నియామక ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లో ప్రభుత్వ అధికారుల అవినీతి పై రాజమహేంద్రవరం రేంజ్, ఏ సి బి, వారికీ సమాచారం ఇవ్వలనుకునే వారు ఈ క్రింది వారికి తెలియజేయగలరని ఎసిబి - డిప్యూటీ సూరింటెండెంట్ డి. శ్రీహరి రాజు కోరారు. డిప్యూటీ సూరింటెండెంట్., ఎసిబి, రాజమహేంద్రవరం రేంజ్: 9440446160.2) స్పందన కాల్ సెంటర్ నంబర్: 14400 (టోల్ ఫ్రీ)

## ఇరు మండలాల ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలపై భారీ ర్యాలీ..

**- సి.ఐ.టి.యు.జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ**



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** వరరామచంద్రాపురం, కూనవరం, అంగన్వాడీలు తమ సమస్యలు నెరవేర్చాలని భారీ ర్యాలీ నిర్వహించారు.గురువారం మండలంలోని భీమవరం క్రాస్ రోడ్డు నుండి ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ వరకు భారీగా ర్యాలీగా వెళ్లి ప్రభుత్వం ఇచ్చిన సోకాస్ నోటీసుకు సంజాయిషీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీ.ఐ.టీ.యు. నాయకులు కొమరం పెంటయ్య, వరరామచంద్రాపురం, నాయకులు పూనెం సత్యనారాయణ, మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వంమొండిగావ్యవహారిస్తోందనిఅన్నారు. రాబోయే కాలంలో అంగన్వాడీలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఇప్పటికే ప్రభుత్వం అంగన్వాడీ లను బెదిరింపు చర్య లకు పాల్పడుతోందని, అటువంటి బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ పోరాటాన్ని ఇంకా ఉధృతం చేసి తమ సత్తా చాటుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ.టీ.యు.నాయకులు,సుబ్బారావు,ఇరుమండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీసీల రాజ్యం జగనన్నకే సాధ్యం

**- సామాజిక న్యాయ రూప శిల్పం ప్రారంభం**
**- కులగణనకు నేడు శ్రీకారం**
**- జిల్లా ఇంఛార్జి మంత్రి సిహెచ్. శ్రీనివాస్ వేణుగోపాల్ కృష్ణా**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సమాజంలో ఉన్నటువంటి ప్రజలు, పౌరులు అవసరాలన్ని తీర్చి దిద్దగలిగే శక్తివంతులు బీసీలు అని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌరసంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం రాజమండ్రి రూరల్ మండలం ధవలేశ్వరంలో మత్స్యకారుల ఆత్మీయ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ నేటి ప్రజా జీవనంలో అన్ని అవసరాల్లోను బలహీన వర్గాల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. బీసీలు సమాజంలో వెనుకబడిన వారు కాదని వెన్నెముక లాంటి వారిని గుర్తించిన ఏకైక నాయకుడు, వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది సీఎం వైఎస్. జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. పేదవాడు, సంపన్నుడు అనే బేధం లేకుండా దేశ సంపద అందరికీ సమానంగా చేరిన నాడే వారి జీవితానికి భద్రత, భరోసా ఉంటుందని లక్ష్యంతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని అందించారని మంత్రి పేర్కొన్నారు. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మమైన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ కాంస్య విగ్రహాన్ని రేపుసాయంత్రం 6 గంటలకు విజయవాడ నడి ఒడ్డున ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించు కుంటు న్నామని మంత్రి తెలిపారు. బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు జగనన్న ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందారన్నారు. సంక్షోభాలను కూడా అధిగమిస్తూ భరోసా తో కూడి జీవనం సాగిస్తున్నారన్నారు. పంచభూతాత్మకమైన భూమిలో నీటిమీద ఆదారపడి నీటినే నమ్ముకుని జీవిస్తున్న గంగపుత్రులు మత్స్యకార సోదరులని అన్నారు. ధవళేశ్వరం లో మత్స్యకార సోదరులకు ఇప్పటికే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించిందని అన్నారు. వారు ఆర్థికంగా బలపడేందుకు మరిన్ని కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక న్యాయానికి రూపశిల్పమైన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ అయిన రేపటి నుంచే రాష్ట్రంలో కుల గణన ప్రక్రియ ప్రారంభిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. భారత సంతతి ఆచరించ తగిన గ్రంథం రాజ్యాంగం అటువంటి రాజ్యాంగ విలువలకు కట్టుబడి పాలన సాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. తొలుత మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మత్స్యకారులు, స్థానిక నాయకులతో కలసి ధవళేశ్వరం బస్టాండ్ నుంచి జక్కంపూడి సీతారత్నం కళ్యాణ మండపం వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ ఆశయ సాధన ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్‌తోనే సాధ్యం

**- వరుపుల**



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రతిపాడు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావు అన్నారు. ఈ మేరకు సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ కార్యక్రమం జయప్రదం చెయ్యాలని లింగంపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎస్ సి సెల్ నాయుకులుతో సమావేశంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ ఆర్సిపి ఇంచార్జ్ వరుపుల సుబ్బారావు పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన వాగ్దానం ప్రకారం విజయవాడ నడిబొడ్డులో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆంధ్రప్రదేశ్ కే కాదు దేశానికే గర్వకారణం అన్నారు. శుక్రవారం విజయవాడలో జరుగు సామాజిక సమత సంకల్ప సభను విజయవంత చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వరుపుల సూరిబాబు,ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ క్రాంతి సుధాకర్ ,గుడాల రామకృష్ణ,అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్ ,ఎడ్ల సత్యనారాయణ ,ప్రత్తిపాడు ఎం పిటి సి పి నిశెట్టి అమృతవర్షిణి ప్రకాష్, కార్యకర్తలు ఉన్నారు.

## తెలుగు నేల గుండెల్లో ఎన్నటికీ చెదరని జ్ఞాపకం ఎన్టీఆర్

**- జగ్గంపేటలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకల్లో జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** తెలుగు నేల గుండెల్లో ఎన్నటికీ చెరగని జ్ఞాపకం అన్న నందమూరి తారక రామారావు అని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేటలో టిడిపి కార్యాలయం వద్ద, ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద, పద్మనాభ నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించి అనంతరం నాయకులకు కార్యకర్తలకు అభిమానులందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తెలుగు వారి హృదయాల్లో చిరకాలం కొలువయ్య యుగపురుషుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు గారిని తెలుగువారి ఆత్మగౌరవం, తెలుగుజాతి కీర్తి కిరీటం, తెలుగుజాతి పౌరుషం ఎన్టీఆర్ అని ఆ మహనీయుడు సినీ నటుడిగా వినిలాకాశాన్ని ఏలి, అనంతరం రాజకీయ రంగంలో కూడా ముఖ్యమంత్రిగా పేదవారికి కూడు గుడ్డ నీడ అందించిన వ్యక్తి ఆయనని సంక్షేమ పథకం అంటే ఏంటో ప్రజలకు తెలిసేలా చేసిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, దాపర్తి సీతారామయ్య, రేఖ బుల్లి రాజు, వేములకొండ జోగారావు, పైడిపాల సూరిబాబు,పిలా మహేష్, వైభోగుల కొండబాబు యాదవ్, కురుమల్ల నాగేశ్వరరావు, నేదురి గణేష్, సాంబతుల చంద్రశేఖర్, రాజేష్, బద్ది సురేష్, దేగల సత్తిబాబు, పలివెల ఏసు రాజు, నాండ్ల చిరంజీవి, తుమ్మల కిషోర్, ముత్యాల సత్యనారాయణ, కోదూరి సత్యనారాయణ, రీస్ రవణ,కుప్ప తాతారావు, పోలినాటి ధర్మానందకుమారి, నకిరేడ్డి సూర్యవతి, అనంతలక్ష్మి, తిప్పన సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు నేలపై ఎన్టీఆర్‌ది ప్రత్యేక స్థానం



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ది తెలుగు నేలపై ప్రత్యేక స్థానం అని తెలుగుదేశం పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. ఎన్.టి.ఆర్ 28వ వర్ధంతి పురస్కరించుకొని ఏలేశ్వరంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిం చారు. ఈ శిబిరాన్ని ప్రత్తిపాడు టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ ప్రారంభించగా పెద్ద ఎత్తున యువకులు టిడిపి కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పాలు పళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, పెంద్ర శ్రీను, కోణాల వెంకటరమణ, యండగుండి నాగబాబు నాయకులు సూతి బూరయ్య, బస ప్రసాద్, మైరాల కనకారావు వైబోగుల సుబ్బారావు, బెల్లాని శ్రీను, రుచి రమేష్, పలివెల శ్రీనివాస్ తదితరులున్నారు.

## విజయ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** విజయ ఫౌండేషన్ ద్వారా సమాజ సేవకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ఉమ్మడి వెంకట్రావు అన్నారు. స్థానిక విజయ నర్సింగ్ హోమ్ లో విజయబాబు 70వ పుట్టినరోజును పురస్కరించుకొని దుస్సాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఏలేశ్వరంలో 40 సంవత్సరాలకు పైగా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడమే కాకుండా లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగాను, స్పోర్ట్స్ వెల్ఫేర్ క్లబ్ అధ్యక్షునిగాను, మత బోధకుడిగాను అనేక సేవలందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యు వి ఆర్ సీట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో చూపుదాం



**- సామాజిక సమతా సంకల్పం వేదికగా సమ్మేళనం నిర్వహించుకుంటున్నాం**
**- కలెక్టరేట్‌లో శుక్రవారం కూడా అంబేద్కర్ ఫోటో ప్రదర్శన**
**- కలెక్టర్ మాధవీలత**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** భారతరత్న డా బిఆర్ అంబేద్కర్ ఆశించిన లక్ష్యాలను చర్చించి వదిలి వెయ్యకుండా వాటిని ఆచరణలో పెట్టడమే ఈ సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని, అది మన మందరిపై ఉన్న బాధ్యత అని కలెక్టర్ డా కే. మాధవీలత పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టరేట్ లో గురువారం డా బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ నేపథ్యంలో జిల్లా స్థాయి అంబేద్కర్ సమ్మేళనంకు ముఖ్య అతిథిగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి అయిన సందర్భన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ సమ్మేళనం నిర్వహించు కుంటున్నట్లు తెలిపారు. రాజ్యాంగ రచన చేసిన సందర్భంలో బిఆర్ అంబేద్కర్ ఒక మాట అన్నారు, ఏ నాడైతే తాను రచించిన రాజ్యాంగ ఆచరణ కు రాదో ఆనాడే ఆ రాజ్యాంగాన్ని చింపి తగలపెట్టే మొదటి వ్యక్తిని అవుతానని పేర్కొనడం జరిగిందన్నారు. రాజ్యాంగాన్ని రచించడం కాదు, ఆచరణలో పెట్టడం ఎంత ముఖ్యమో ఆనాడే ఆయన మనందరికీ తెలియచేయడం జరిగిందన్నారు. రాజ్యాంగం రచన చెయ్యడం యొక్క ముఖ్య ఉద్దేశ్యం భారత దేశం సంపూర్ణంగా అభివృద్ధి సాధించాలన్నదే అంబేద్కర్ కోరుకున్న ప్రధాన ఆశయం అని మాధవీలత పేర్కొన్నారు. రైతుల, మహిళల, పారిశ్రామిక అభివృద్ధి కోసం కూడా ఎన్నో సూచనలు, సిఫార్సులు చెయ్యడం జరిగిందని అన్నారు. విభిన్న రంగాల్లో ఆయనకు ఉన్న దృక్కోణం తెలియ చేసేలా ఆయన జీవితానికి చెందిన వివిధ ఘట్టాల సమాహారంగా ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేశామని తెలిపారు. శుక్రవారం కూడా ఫోటో ప్రదర్శన ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు.

జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ, ప్రజల్లో అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తి నింపేలా దేశంలోనే 4వ అతి పెద్ద విగ్రహంగా డా అంబేద్కర్ నిలవడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ప్రాంతంలోనూ అంబేద్కర్ విగ్రహాలు ఉన్నా, అందరం గర్వంగా చెప్పుకునేలా అతి భారీ అంబేద్కర్ విగ్రహన్ని విజయవాడ లో ఏర్పాటు చేయాలని నిర్ణయం వెనుక ఉన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియ చేస్తున్నట్లు పేర్కొన్నారు. డా బిఆర్ అంబేద్కర్ ఒక స్ఫూర్తి ప్రదాత అన్నారు. నేడు చిన్న చిన్న సమస్యలను తట్టుకోకుండా ఆత్మహత్యా చేసుకునే సంఘటనలు చోటు చేసుకుంటూ న్నాయని, అటువంటి వారు అంబేద్కర్ చరిత్రను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తి పొంది ధైర్యంగా ముందుకు అడుగులు వెయ్యవచ్చు అని అన్నారు. అంబేద్కర్ జీవితాన్ని తెలుసుకోవడం ద్వారా, వాటిని ఆచరణ సాధ్యం చెయ్యడం వలన మరిందరికో మనం స్ఫూర్తి ఇవ్వగలం అని అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ రాజ్యాంగ రచనలో భాగంగా సామాజిక వేత్తగా, ఆర్థిక రంగ నిపుణత, సంఘ సంస్కర్త గా, అంటరానితనం , కుల నిర్మూలన కోసం విశేషమైన కృషి చేసి, ఆదర్శంగా నిలిచారన్నారు. ఆ జీవిత ఘట్టాలను విశేషాలపై ఈ సందర్భాల వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్. సందీప్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కే ఎస్ జ్యోతి, స్థానిక వక్తలు బి జార్జ్ ఆంటోనీ , డా. పి.కోమలి , తాళ్లూరి బాబు రాజేంద్ర ప్రసాద్ , కె కె. సంజీవరావు , తదితరులు పాల్గొన్నారు.

## 17,723 మంది లబ్ధిదారులకు రూ.2,24,52,343 వడ్డీ రాయితీ జమ

**- ఎంపీ మార్గాని భరత్ రామ్ - కలెక్టర్ మాధవీలత**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఇళ్లు లేని పేదవాని సొంత ఇంటి కల సాకారం కావాలని లక్ష్యంతో స్వయం సహాయక సంఘాల మహిళల ఇంటి నిర్మాణం కోసం తీసుకున్న అదనపు రుణం పై మొదటి విడత వడ్డీ రాయితీగా రూ. 2.25 కోట్లు జమ చేయడం జరిగిందని ఎంపీ మార్గాని భరత్ రామ్, జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. గురువారం ఉదయం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వర్చువల్ ద్వారా పేద అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తూ వారి స్వంత ఇంటి కలను నిజం చేస్తూ "నవరత్నాలు పేదలందరికి ఇళ్లు" లబ్ధిదారులకు వడ్డీ రాయతీ జమ చేశారు. కలెక్టరేట్ నుంచి జిల్లా స్థాయి కార్యక్రమంలో ఎంపీ, కలెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డా కె. మాధవీలత మాట్లాడుతూ, నవరత్నాలు పేదలందరికి ఇల్లు నిర్మాణాలను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభుత్వం అందచేస్తున్న ప్రోత్సాహం తోపాటు స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు ఇంటి నిర్మాణం కోసం ముందస్తు పెట్టుబడి సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందచేస్తున్న ఆర్థిక చేయూత కు అదనంగా ఆయా ఇంటి నిర్మాణం కోసం దశల వారీగా నిర్మాణాలు పూర్తి చేసిన వెంటనే తదుపరి దశ నిర్మాణం కోసం ముందస్తు ఆర్థిక సహాయం అందచేస్తున్నట్లు తెలియ చేశారు. ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలని సంకల్పంతో పెట్టుబడి పెట్టే మొత్తాన్ని దశల వారీగా లబ్ధిదారుల ఖాతాకు జమ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 53,269 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 35 వేలు చొప్పున రూ. 186.67 కోట్ల మేర అదనపు రుణ సదుపాయం కల్పించడం జరిగిందని అన్నారు. ఆ రుణాలు తీసుకున్న లబ్ధిదారులు తదుపరి దశకు చెందిన ఇళ్ళ నిర్మాణ పురోగతి సాధించిన వారిలో ఇప్పటి వరకూ 17,723 మందికి రు 2,24,52,343 లు మేర తొలి విడత వడ్డీ రాయతీ సొమ్ము ఆయా లబ్దిదారుల ఖాతాకు జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క లబ్దిదారులు సొంత ఇంటి నిర్మాణం చేపట్టడం ద్వారా ప్రభుత్వం అందచేస్తున్న ప్రోత్సాహం ద్వారా ప్రయోజనం పొందచ్చునని మాధవీలత పేర్కొన్నారు.

ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ జగనన్న కడుతున్నవి ఇళ్లు కాదు.. అవి ఊళ్లు అనే విధంగా పేద అక్కచెల్లెమ్మల సొంతింటి కల సాకారం కావాలన్న తపనతో రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల పైబిలుకు ఇంటి స్థలాలను ఉచితంగా అందించడమే గాకుండా ఇంటి నిర్మాణానికి గాను పావలా వడ్డీకే రూ. 35వేల చొప్పున బ్యాంకు రుణం కూడా అందిస్తున్న జగనన్న ప్రభుత్వం అందించిందని పేర్కొన్నారు. పేద అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తూ, వారి స్వంత ఇంటి కలను నిజం చేస్తూ.. "నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు" లబ్ధిదారులకు నేడు వడ్డీ రీయింబర్స్మెంట్ చేస్తున్నామన్నారు.

## స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్‌లో నిత్యాన్నదాన మూడవ వార్షికోత్సవం



**- పోసి కుమార్ సత్య దంపతుల సేవలు అభినందనీయం**
**- కాపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ముద్దాల అను**

**రాజమండ్రి రూరల్, మేజర్ న్యూస్ :** ధవలేశ్వరం గ్రామంలో స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్ద నిత్య అన్నదాన మూడవ వార్షికోత్సవ కార్యక్రమం స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్ సత్య దంపతుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను పాల్గొని దాతలు జి జయ కుమార్ జి జయప్రద దంపతుల మనవడు దాతలు జి నాగార్జున జి శ్రావ్యా కుమారుడు అరిచ్ బాబు జన్మదినం కేకుని కట్ చేశారు. తదుపరి వృద్ధులకు బిస్కెట్లు స్వీట్స్ భోజనాలు అను పోసి కుమార్ సత్యా దంపతులు అందించారు. అను మాట్లాడుతూ స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ లో జరుగుచున్న నిత్య అన్నదాన వార్షికోత్సవ కార్యక్రమానికి రావటం సంతోషంగా ఉందన్నారు. పోసి కుమార్ సత్య దంపతులు చేస్తున్న సేవలు అభినందనీయం అని దీనికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు పోసి కుమార్ సత్యా దంపతులు మాట్లాడుతూ నిత్య అన్నదానం కార్యక్రమం ప్రారంభించి నేటికీ మూడు సంవత్సరములు పూర్తి అయిందని ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వృద్ధులు దివ్యాంగులు పాల్గొన్నారు.

## సారా బట్టీలపై సెబ్ పోలీసుల దాడులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెద్దాపురం సెబ్ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) సిఐ కె.వి.స్వామి ఆధ్వర్యంలో గురువారం పెద్దాపురం సెబ్ స్టేషన్ పరిధిలో పెద్దాపురం మండలం మర్లావ గ్రామంలో సెబ్ సిబ్బంది ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి, రహస్యంగా నిల్వ ఉంచిన 800 లీ. బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 20 లీ. సారా స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సెబ్ సిఐ కె.వి.స్వామి తెలిపారు. అలాగే పెద్దాపురం స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ స్వామి తెలిపారు. అంతేగాకుండా ఎవరైనా నాటు సారా అమ్మినా, తయారుచేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ దాడులలో ఎస్సై వై.నాగేంద్రకృష్ణ, సెబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలు పెంచాలని కమీషనర్‌కు వినతి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంలో మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా చర్చలలో భాగంగా మున్సిపాల్టీలో ఆప్కోస్ పనిచేస్తున్న కార్మికులకు వేతనాల పెంపుదలపై రాష్ట్ర ప్రభుత్వం 9మందితో కమిటి వేసిందని, వారికి పెద్దాపురం పురపాలక సంఘం నుండి వర్కర్లుగా పనిచేస్తున్న వారి వివరాలను రాష్ట్ర ప్రభుత్వనికి వెంటనే పంపాలని అలాగే వేతనాల పెంపుదలకు సంబంధించిన ప్రతిపాదనలు చేయాలని, మున్సిపల్ కమీషనర్ జె.సురేంద్రకు సిఐటియు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ వర్కర్లు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిరపురపు శ్రీనివాస్, సుంకర నాగేశ్వరరావు, ఆకుల శివరామకృష్ణ, పెనుమర్తి శ్రీనివాస్, అయ్యప్ప స్వామి, వాకాడ భాస్కర్, పచ్చిపాల శ్రీను, దేశెట్టి నూకరాజు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు సంక్రాంతి సెలవులు పొడిగింపు

**- ఎంఇఓలు ప్రభాకర శర్మ, చౌదరి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలంలో పట్టణ మరియు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరో మూడు రోజులు సెలవులు పొడిగించడం జరిగిందని, పెద్దాపురం మండల విద్యాశాఖాధి కారులు ప్రభాకర శర్మ, చౌదరిలు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు తెలుపుతూ ఈ నెల 22వ తేదిన పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయని వారు తెలిపారు. ప్రభుత్వ, జడ్పి, ఎంపిపి, ఎయిడెడ్, ప్రైవేట్, అన్‌ఎయిడెడ్‌లకు చెందిన అన్ని యజమాన్యాలకు చెందిన 1 నుండి 10వ తరగతుల వరకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయన్నారు. ఉత్తర్వులు ఉల్లంఘించి, ప్రైవేటు విద్యాసంస్థలు 10వ తరగతి విద్యార్థులకు సెలవులలో తరగతులు నిర్వహిస్తే ఆయా పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు సూచించారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని నలుదిశలా చాటిన మహనీయుడు ఎన్టీఆర్



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నలు దిశలా చాటిన మహనీయుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి, కంటమని రామకృష్ణ అన్నారు. గురువారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా కొవ్వూరు బస్టాండ్ సెంటర్ లోఎన్టీఆర్ విగ్రహానికి, విజయ విహార్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ కార్యాలయం లో ఏర్పాటుచేసిన బ్లడ్ క్యాంప్ ను ప్రారంభించారు. పార్టీ ఆఫీస్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని, పొట్రు శ్రీనివాస్, సూర్యదేవర రంజిత్, ముద్దుల సత్యనారాయణ, వేమగిరి వెంకట్రావు, జి జి చలం, కౌన్సిలర్లు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కందుల దుర్గేష్‌ని పరామర్శించిన మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాజమండ్రిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, పిఏసి మెంబర్ కందుల దుర్గేష్ సతీమణి హఠాత్తు మరణం కారణంగా మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం దుర్గేష్ కుటుంబాన్ని పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి వరుపుల తమ్మయ్య బాబు, ఏలేశ్వరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పెంటకోట మోహన్, గణేశుల రాంబాబు, గౌతు స్వామి పాల్గొన్నారు.

# తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయులు ఎన్టీఆర్

**– మువ్వా శ్రీనివాస్**
**– ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మండల టీడీపీ నాయకులు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** పేదవాడికి అసలైన సంక్షేమాన్ని అందించిన తొలి ముఖ్యమంత్రిగా స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా మిగిలిపోయారని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ తెలిపారు. అల్లూరి సీతారామ జిల్లా ఎటపాక మండలం అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 28వర్ధంతి సభ ను గురువారం నిర్వహించారు. మండల టీడీపీ నాయకులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ "తెలుగు జాతి పేరు చెబితేనే ప్రపంచ వ్యాప్తంగా స్మరించుకునే వ్యక్తి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమునిగా కీర్తి గడించిన వ్యక్తి ఎన్టీఆర్, పార్టీ పెట్టిన 9నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ప్రజా భంధువు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని వారు అన్నారు. తన పాలనతో ప్రభుత్వాలు పేదల కోసం ఏ విధంగా పని చేయాలో గొప్ప నిదర్శనంగా చూపిన వ్యక్తి ఎన్టీఆర్ అని, 'బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన సామాజిక ఉద్యమ నిర్మాత ఎన్టీఆర్. సంక్షేమ రాజ్యాన్ని తీసుకువచ్చి, వినూత్న సేవా సంస్కృతిని రాజకీయాల్లోకి తెచ్చారు. సామాన్యుడు, అసామాన్యుడిగా ఎదిగి చరిత్ర సృష్టించారు. ఆయన చరిత్ర చెరిపేద్దామన్నా చెరిగిపోదు. పేరు తొలగించినా జనం మనస్సులో, మదిలో నుంచి ఆయన రూపును తుడిపివేయలేరు. తెలుగు జాతి గుండె చప్పుడు ఎన్టీఆర్. తెలుగుజాతి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడిన సందర్భంలో నందమూరి చేసిన సింహ గర్జన యావత్ దేశాన్నే ఉలిక్కిపడేలా చేసింది అని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవ నినాదం తెలుగుజాతి గుండెల్లో జాతీయగీతంలా మారుమోగిందనీ, ఆయన స్ఫూర్తిని భావితరాలకు అందించాలని అభిప్రాయపడ్డారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి సినీ వినీలాకాశంలో ధ్రువతారగా వెలుగొందారని గుర్తు చేశారు. తన నటనా కౌశలంతో 300కు పైగా చిత్రాల్లో నటించి దేశ వ్యాప్తంగా ప్రజల మనసులను కొల్లగొట్టారనీ. రాముడు, కృష్ణుడంటే ఎన్టీఆర్ రూపే గుర్తు కు వస్తుందని ఆయన అన్నారు. ఆ మహనీయుని వర్ధంతికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులంతా కలిసి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు వారు తెలిపారు.

## రా కదిలిరా బహిరంగ సభను విజయవంతం చేయండి



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** ఈనెల 20వ తేదీన మండపేటలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న రా కదిలిరా బహిరంగ సభను విజయవంతం చేయాలని పి. గన్నవరం నియోజకవర్గ టిడిపి సహసమన్వయ కర్త నామన రాంబాబు, నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు షేక్ సుభాన్, చంద్రబాబు రా కదిలి రా బహిరంగ సభ నిర్వహణ పరిశీలకుడు బొడ్డు వెంకటరమణ పిలుపునిచ్చారు. ఈ మేరకు పి గన్నవరం మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు అధ్యక్షతన మండల టిడిపి జనసేన పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మండపేటలో నిర్వహించే రా కదిలి రా బహిరంగ సభకు టిడిపి, జనసేన పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి టిడిపి జనసేన పార్టీల మైత్రి సత్తాను చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, పి. గన్నవరం గ్రామ సర్పంచ్ బొండాడ నాగమణి, టిడిపి సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ మద్దుల రాజేశ్వరి, టిడిపి నాయకులు సంసాని పెద్దిరాజు, ముచ్చర్ల సాయి సత్యనారాయణ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించిన రక్తదాన శిబిరం

**– రక్తదానం చేసిన జేసీ తేజ్ భరత్, ఇతర అధికారులు**
**– రక్తం దానం చేసి స్ఫూర్తి నింపిన ప్రతి ఒక్కరూ అభినందనీయులు**
**– కలెక్టర్ మాధవీలత**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తరుచుగా రక్తదానం మరియు ప్లాస్మాదానం చేయడం ద్వారా జీవితాన్ని పంచవొచ్చునని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. "సామాజిక సమతా సంకల్పం" వేడుకల సందర్భంగా గురువారం ఉదయం కలెక్టరేట్ లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్, జేసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, విజయవాడ లో 125 అడుగుల భారతరత్న డా? బి.ఆర్. అంబేద్కర్ "సామాజిక న్యాయ మహా శిల్పం" ఆవిష్కరణ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రక్త దానం చేయడం తో పాటు, ప్లాస్మా దానం చెయ్యడం ద్వారా మరొకరి జీవితాన్ని నిలుపు గలుగుతాం అన్నారు. గురువారం రక్తదాన శిబిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, కె ఆర్ ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ నాయక్, ఎయిడ్స్ లెప్రసి నియంత్రణ అధికారి డా ఎన్. వసుంధర , జిల్లా క్రీడా అధికారి బి వివి శేషగిరి రావు, ఇతర జిల్లా అధికారులు, రెడ్ క్రాస్ సభ్యులు, ఎన్ సిసి క్యాండిడేట్స్ తదితరులు రక్తదానం చేయడం జరిగింది .

## సంక్షేమ రాజ్యాన్ని తీసుకువచ్చిన ఘనత ఎన్‌టిఆర్‌దే...

**– మాజీ జడ్పీ.టి.సి. ముత్యాల రామారావు**



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీని స్థాపించి సంక్షేమ రాజ్యాన్ని తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు,దేనని మాజీ జడ్పీ.టి.సి.ముత్యాల రామారావు, అన్నారు. గురువారం రేఖపల్లి సెంటర్లో నందమూరి తారకరామారావు,28వ.వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శిలు ఆచంట శ్రీనివాసరావు, బురకా కన్నారావు,మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు, ఆశయాలు ముందుకు తీసుకువెళ్లేందుకు, ప్రతీకార్యకర్త,ప్రతీ నాయకుడు నడుం బిగించి పనిచేయాలని సూచించారు. పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనతను వారు వివరించారు. తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక నాయకుడు అన్న నందమూరి తారకరామారావు అని వారు స్పష్టంచేశారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ఎలుగెత్తి చాటిన నందమూరి ఆశలను పౌరుషాన్ని మళ్లీ 2024 ఎన్నికల్లో చూపించాలని వారు కోరారు. ఇప్పటికీ తెలుగు వారి హృదయాల్లో నిండి ఉన్నారని వారు గుర్తుచేసుకున్నారు. పట్టుదల, కృషి,ఉన్న ఏకైక నాయకులు నందమూరి తారకరామా రావు అని వారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని గెలిపించి స్వర్గీయ నందమూరి తారకరామారావుకు బహుమతి ఇచ్చినప్పుడే నిజమైన నివాళిని వారు అన్నారు. ఈ నివాళ్ళర్పించిన వారిలో జడ్పీ.టి.సి. వాళ్ళ రంగారెడ్డి, ఎం.పి.టి.సి.వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొర్ర నరేశ్,రాష్ట్ర ఎస్.టి సెల్ నాయకులు సవలం రాజేంద్రప్రసాద్, జిల్లా ఎస్.టి.సెల్ నాయకులు పాయం రామారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు,ఏజెన్సీ మాస్ లీడర్ సీనియర్ నాయకులు గొంది చంద్రయ్య, మల్లికార్జున రావు,సీనియర్నాయకుడు కారం శిరమయ్య, బురకా సారయ్య,గుండుబోయిన వెంకటస్వామి,ముత్యాల చంద్రశేఖర్,ఉప సర్పంచ్ కోడిసెల దుర్గారావు,తదితరులు హాజరయ్యారు.

# రాజవొమ్మంగిలో అంగన్వాడీలు నిరసన, ర్యాలీ



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** రాజవొమ్మంగిలో అంగన్వాడీలు నిరసన, ర్యాలీ చేశారు. మండల కేంద్రమైన రాజవొమ్మంగి ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్ ఎదురుగా నిర్వహిస్తున్న అంగన్వాడి దీక్షా శిబిరం నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్దకు చేరుకొని కార్యాలయం ముందు బైటాయించారు. తమ సమస్యలను పరిష్కరించే వరకూ నిరవధిక సమ్మెను విరమించబోమని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు. నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ జిఒ నెంబర్ 2ని విడుదల చేసింది. అనంతరం పది రోజుల్లోపు విధులకు హాజరుకావాలని సంబంధిత శాఖ అధికారుల ద్వారా షోకాజ్ నోటీసులను అంగన్‌వాడీలకు అందించింది. ఈ నేపథ్యంలోనే అధికారులు ఇచ్చిన షోకాజ్ నోటీసులకు సమాధానంగా గురువారం నిరసన ర్యాలీలు నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ దేవమణికి ప్రభుత్వ షోకాజ్ నోటీసులకు లిఖితపూర్వకంగా సమాధానాలను ఇచ్చి వారి నుంచి నకలును తీసుకున్నారు. అంగన్వాడీల కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు మాట్లాడుతూ, అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈనెల 12న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన చర్చల్లో తమ వద్ద డబ్బు ఉన్నా వేతనాలను పెంచమని చెప్పడం ద్వారా ప్రభుత్వం తన మొండి వైఖరిని నిరూపించుకుందన్నారు. ఐదేళ్లకోసారి వేతనాలు పెంచాలనే పాలసీని నిర్ణయించుకున్నామని చర్చలకు వచ్చిన మంత్రులు, అధికారులు చెప్పడం శోచనీయమన్నారు. ఐదేళ్లకోసారి వేతనాన్ని పెంచితే నిత్యవసర సరుకులు,ఇతర ధరలను కూడా ఐదేళ్లకు ఒకసారి పెంచుతారా అని ప్రశ్నించారు. ఐదేళ్లకు ఒకసారి వేతనాలు పెంచదలిస్తే అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారా అని నిలదీశారు,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తే ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే వేతనాలు,ఇతర సౌకర్యాలు కూడా అంగన్‌వాడీలకు వర్తింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు కె వెంకటలక్ష్మి,సిహెచ్ కుమారి, డివైఎఫ్ఐ నాయకులు టి శ్రీను,అంగన్వాడి యూనియన్ నాయకులు ఎల్ సత్యవతి, రమణి, రమణ,రత్నం,చిన్నమ్మలు సుందరమ్మ,నాగమణి, రాధా, భవాని రాజేశ్వరి లక్ష్మి వీరయ్యమ్మ,వీరలక్ష్మి,పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు వున్నారు.

# బీసీల ఆరాధ్యదైవం ఎన్టీఆర్

**– స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన మహానుభావుడు**
**– మళ్ళీ 34 శాతం రిజర్వేషన్లు కల్పించే పార్టీలకే బీసీల మద్దతు**
**– బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సానబోయిన రామారావు**
**– ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కోటిపల్లి బస్టాండు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి బీసీ సంఘం ఘన నివాళి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు బీసీల ఆరాధ్యదైవమని తూర్పుగోదావరిజిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సానబోయిన రామారావు కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గురువారం కోటిపల్లి బస్టాండు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సానబోయిన రామారావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్ అని ఆయన సీఎంగా పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని,రూ.2 కే కిలో బియ్యం పథకాన్ని అమలు చేసి ఆనాడు పేదల ముఖాల్లో చిరునవ్వులు,వారి గృహాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. గురుకుల ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించడం వల్ల బీసీలు రాజకీయ అవకాశాలు కోల్పోతున్నారని, ఎంపీటీసీ, జెడ్పీటీసీలు, సర్పంచిల సంఖ్యతగ్గుతోందని విచారం వ్యక్తంచేశారు. 34 శాతం రిజర్వేషన్లు కల్పించినవారికేవచ్చే ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డిఎస్సీ వేయాలని, పోలీసు రిక్రూట్మెంట్ జరగాలని సానబోయిన రామారావు డిమాండ్ చేశారు. ఈ అంశాలపై గ్రామాల్లో ప్రచారం చేసి బీసీలను చైతన్యవంతం చేస్తామని చెప్పారు. సంఘం కోశాధికారి గుత్తుల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు ఉప్పిడి గంగాధర్, బత్తిన ఏడుకొండలు, మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోర్స తాతబ్బాయి యాదవ్, సభ్యులు మట్టపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి

**– గిరిజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత అన్న ఎన్టీఆర్‌దే – గొల్లపూడి పెద్దిరాజు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** గిరిజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారకరామారావు దేనిని టిడిపి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు జిల్లాలోని రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రమైన రాజవొమ్మంగి లోగురువారం గొల్లపూడి పెద్దిరాజు,ముప్పన కేశవ్ అధ్యక్షతన పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు, పార్టీకుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు28వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక అల్లూరి కూడలి వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ రంగంలో పౌరాణిక జానపద సాంఘిక చిత్రాలలో వైవిధ్యభరితమైన నటనతో తెలుగు ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు తెలుగు దేశం పార్టీ స్థాపించి పార్టీ స్థాపించిన కొన్ని నేలల్లోనే కాంగ్రెస్ పార్టీపై అఖండ మెజారిటీతో గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి పేదలకు కిలో రెండు రూపాయలు బియ్యం,వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ పథకం, గిరిజనులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చేసారని పేర్కొన్నారు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించారని తెలియజేశారు.

తెలుగోడు పౌరుషాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన తెలుగు జాతి ముద్దుబిడ్డ, తెలుగు తేజం, పద్మశ్రీ, ఆంధ్ర రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చేసిన సేవలు మరువలేమని ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ అన్నారు..అనంతరం ర్యాలీగా బయలుదేరి 38 రోజులుగా అంగన్వాడీలు నిర్వధికంగా సమ్మె నిర్వహిస్తున్న శిబిరం వద్దకు వెళ్ళి సంఘీభావం తెలిపారు. అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను దుయ్యబట్టారు. అంగన్వాడీ సమస్యలను చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని పెద్దిరాజు అన్నారు. అనంతరం ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తెదేపా పార్టీ తరుపున జెడ్పీటీసీ అభ్యర్థి మాకాడ బుల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆమె ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో గొల్లపూడి పెద్దిరాజు,ముప్పన కేశవ్,,ముప్పన మోహన్,జెట్టి అప్పారావు,ఎంపీటీసీ సత్తిబాబు, పెడిరెడ్ల సత్తిబాబు, ముప్పన సావిత్రి,జెట్టి మధు శేఖర్,మరిచర్ల శ్రీనివాస్ వెచ్చం వీరబాబు, అద్దేపల్లి చిన్నారావు,చెక్కా లోవరాజు,బివిఎస్ఎన్ గుప్తా,పినపోతల ఈశ్వరరావు, వెంకట్రావు చౌదరి,నాగబాబు,నెల్లిపూడి రాజారావు,నక్క రాజు, అప్పన్న,షేక్ బాబ్జి,అడిగర్ల దేవుడు కర్రి ముత్యాలు, కర్రి రాజుబాబు, వరదా సత్తిబాబుతదితరులు పాల్గొన్నారు

## బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో పెరవలిలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఆంధ్రుల ఆరాధ్యదైవం తెలుగు భాషకు తెలుగుజాతికి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ప్రజానాయకుడు యుగ పురుషుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు పూర్వపు ముఖ్యమంత్రి పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి వేడుకలు జనవరి 18వ తేదీ గురువారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం పెరవలి గ్రామంలో నిడదవోలు నరసాపురం రహదారి ప్రక్కన ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిడదవోలు తెదేపా ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నిడదవోలు మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వన్నెతెచ్చిన ఎన్టీఆర్ విగ్రహ దాత బండారు సాయిబాబా కి సాయిబాబాకు జనసేన తెలుగుదేశం పార్టీ పెద్దలకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పెరవలి మండలం తెదేపా పూర్వాధ్యక్షులు నిడదవోలు నియోజకవర్గం రైతు అధ్యక్షులు సలాది కృష్ణమూర్తి జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పెరవలి మండల తెదేపా పార్టీ అధ్యక్షులు అతికాల వెంకట రామకృష్ణమ్మ సభను ప్రారంభించగా నిడదవోలు తెదేపా ఇన్చార్జి బూరుగుపల్లి శేషరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శేషారావు మాట్లాడుతూ నవ శకానికి నాంది పలికిన యుగపురుషుడు ఎన్టీఆర్ అమరజీవి అన్నారు. మహిళా రిజర్వేషన్ తీసుకురావడం వెనుకబడిన వర్గాలకు శాశ్వత గృహ నిర్మాణాలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిన కార్యక్రమాలు చేసినటువంటి వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. రైతులకు రెండు పంటలకు సంపూర్ణంగా నీరు ఇచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు హార్స్ పవర్ విద్యుత్తు 50 రూపాయలకే ఇవ్వడం మూలంగా మెట్ట ప్రాంత రైతులు అభివృద్ధి చెందారని దీన్ని ప్రతివారు గుర్తించాలని ఈ సందర్భంగా కోరారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో మనందరం నడిచి దుర్మార్గపు పాలనను అంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెరవలి మండల తెదేపా పూర్వపు అధ్యక్షులు సలాది కృష్ణమూర్తి ఆర్థిక సహాయంతో పెరవలి గ్రామంలోని 30 మంది వృద్ధులకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుర్చీలు ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

## పంచాయతీల అభివృద్ధి, ప్రణాళికపై శిక్షణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలంలో పంచాయతీల అభివృద్ధి, ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం మండల పరిషత్ సమావేశపు హాలు నందు గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిడిఓ బత్తిన అశోక్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరం సంబంధించి అభివృద్ధి ప్రణాళికలు తయారుచేయడంలో భాగంగా గ్రామ అభివృద్ధి ప్రణాళికను తదనుగుణంగా తయారుచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఓ & పిఆర్‌డి కె.రాజశేఖర్, సీనియర్ సెక్రటరీ నక్కా సత్యనారాయణమూర్తి, అభివృద్ధి ప్రణాళికపై సర్పంచ్‌లుకు, సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు, పలువురు ప్రజాప్రతినిధులు, పంచాయతీ సెక్రటరీలు శ్యామలాదేవి, త్సలికి దొరబాబు, వెన్నా శ్రీదేవి, భారతి, వీరబ్రహ్మం, ఈశ్వరరావు, పలువురు సెక్రటరీలు డిజిటల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.